తెలుగు దిన పత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
సోమవారం 25 మార్చి 2024
పేజీలు 8



పాఠకులకు, శ్రేయోభిలాషులకు




ఎడ్ల సంజీవ్,
బ్యూరో ఇంచార్జ్,
"ప్రజాజ్యోతి"
యూనిట్ బృందం
నిజామాబాద్.

# కాంగ్రెస్‌లో పదవుల పందేరం









## ఖరారు కానీ ఎంపి అభ్యర్ధి

### సామాజిక సమీకరణలతో ప్రయత్నాలు

### నామినేటేడ్ పదవుల కోసం పడిగాల్పులు

### పదవుల కోసం అలిగిన నేతలు

### బాల్కోండకే నాలుగు పదవులపై మీమాంస

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)

నిజామాబాద్ కాంగ్రెస్‌లో కయ్యం ముదురుతోంది. ఇకవైపు నిజామాబాద్ ఎంపి టికెట్ ఎవరికి అనే ఉత్కంఠ కొనసాగుతుంటే రోజుకోక పేరు వినిపిస్తుంది. మరోవైపు నామినేటేడ్ పదవుల పందేరంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నారు. ఇలా ఎవరికి వారే వారి ప్రయత్నాల్లో బిజీబిజీ ఉంటునే దేశ, రాష్ట్ర రాజధానిలో పావులు కదుతుపున్నారు. ఏలాగు పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో నామినేటేడ్ పదవుల కోసం ప్రయత్నాలు చేసే వారు ఎన్నికలు అయ్యేంత వరకు వెనకడుగు వేస్తున్నారు. ఇక ఎంపి టికెట్ కోసం ప్రయత్నాలు చేసే వారు మాత్రం ఎవరికి వారే యమునా తీరు అన్నట్లుగా ఉన్నారు. ఇప్పటికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికి మరోవైపు ముత్యాల సునీల్‌రెడ్డి, ఆకుల లలిత, విజయశాంతి, దిల్ రాజు, ధర్మపురి సంజయ్, మాజీ ఎమ్మెల్సీ రమణ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో చైర్మన్ పోస్టు ఇచ్చినప్పటికి బిసి కోటాలో ఈరవత్రి అనిల్ సైతం ప్రయత్నంలో ఉన్నారు. ఇప్పుడు ఈ పంచాయతీ నిజామాబాద్ కాంగ్రెస్‌లో లుకలుకలకు దారి తీసేలా కనిపిస్తుంది. మరోవైపు రెడ్డి సామాజిక వర్గానికి పెద్దపీఠ వేస్తున్నరనే ప్రచారం కూడా ఊపందుకుంది.

మిగతా 2లో..

## జిల్లా ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు : కలెక్టర్



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 24:
హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్క చోట చేర్చే ఈ హెూళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు.

# ఆ ఓట్ల లెక్కలపై ఆరా

- అసెంబ్లీ ఫలితాలపై లెక్కలు వేస్తున్న పార్టీలు
- సామాజిక ఓట్లపై ఆరా
- అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు అత్యధిక ఓట్లు
- రెండో స్థానంలో కాంగ్రెస్, మూడో స్థానంలో బిజెపి
- ఇప్పటికే దూకుడు పెంచిన బిజెపి
- ప్రచారం మొదలు పెట్టిన బిఆర్ఎస్
- అభ్యర్థిని ప్రకటించని కాంగ్రెస్




(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)

నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న నేతలు ఇప్పటికే ఇటీవల జరిగిన శాసన సభ (అసెంబ్లీ) ఎన్నికల్లో అయా పార్టీలకు వచ్చిన ఓట్ల లెక్కలను లెక్కలు వేసుకుంటున్నారు. ఏ ఏ పార్టీకి బలబలాలు ఏలా ఉన్నాయి. వీటిలో ఏ ఏ సామాజిక వర్గం ఓట్లు ఏటువైపు వేస్తారనే అంచనాలు వేస్తున్నారు. 2023లో జరిగిన ఏడు నియోజక వర్గాలలో బిఅర్ఎస్ -3 (బాల్కోండ, జగిత్యాల, కోరుట్ల), కాంగ్రెస్ - 2 (నిజామాబాద్ రూరల్, బోధన్), బిజెపి -2 (నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్)లలో గెలిచారు. ఈ లెక్కన ఏ పార్టీకి ఏ ఏ నియోజక వర్గంలో ఏన్ని ఓట్లు వచ్చాయి. ఇప్పుడు క్రాస్ ఓటింగ్ తీరు ఏలా ఉంటుందోనని అంచనాలు వేస్తు ముందుగానే పావులు కదుపుతున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలోని ఏడు నియోజక వర్గాలలో కలిపి బిజెపికి 3,65,374 ఓట్లు, కాంగ్రెస్‌కు 4,08,135 బిఅర్ఎస్‌కు 4,17,315 ఓట్లు రాగా నోటాకు 9191 ఓట్లు పడ్డాయి. ఈ లెక్కన తీసుకుంటే బిఅర్ఎస్ ముందు వరుసలో ఉంది. బిజెపి నుంచి

మిగతా 2లో..

## గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు

**ఎర్గట్ల ప్రజా జ్యోతిమార్చ్ 24:** మండలంలోని తొర్తి గ్రామ శివారులోని కాకతీయ కాలువలో గురువారం లభించిన మృతదేహానికి తొర్తి గ్రామ పంచాయతీ, స్థానిక పోలీసులు ఆధ్వర్యంలో అంత్యక్రియలను ఆదివారం నిర్వహించారు. గత నాలుగు రోజులుగా మృతదేహాన్ని ఎవరు గుర్తించకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ సల్ల రాకేష్, పంచాయతీ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో పదువుల పందేరం

(మొదటి పేజీ తరువాయి..)

### ప్రయత్నాల్లో నేతలు...

కాంగ్రెస్ పార్టీలో ఎవరికి ప్రయత్నాలు వారికి ఉంటాయి. కానీ నిజామాబాద్ పార్లమెంట్ టికెట్ ఎవరికి అనేది కాంగ్రెస్‌లో కొత్త కయ్యానికి దారి తీసేలా ఉంది. ఇప్పటికే బిజెపి సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాగే బిఆర్ఎస్ సైతం సీనియర్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ప్రకటించారు. వీరిద్దరు మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారే కావడం విశేషం. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ఇంత వరకు అభ్యర్థిని ప్రకటించలేదు. ఇంతకు ఎవరిని ప్రకటిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇందులో నిజామాబాద్ జిల్లాలో అయిదు నియోజక వర్గాలు ఉండగా జగిత్యాల జిల్లాలో రెండు నియోజక వర్గాలు మాత్రమే ఉన్నాయి. ఈ మొత్తంలో మున్నూరు కాపు, పద్మశాలీల ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది. ఏలాగు రెండు పార్టీలు ఒకే సామాజిక వర్గానికి టికెట్లు ఇచ్చాయని, కాంగ్రెస్ పార్టీ పద్మశాలిలకు ఇవ్వాలనే డిమాండ్ కూడా ఉంది. దీంతో ఇటు మాజీ విప్ ఈరవత్రి అనిల్, అటు మాజీ ఎమ్మెల్సీ రమణ పేర్లు ప్రముఖంగా ఉండగా ఈరవత్రి అనిల్‌కు రాష్ట్ర ఛైర్మన్ పదవి ఇచ్చి తప్పించారు. దీంతో పద్మశాలిల నుంచి రమణకు లైన్ క్లీయర్ అయింది. ఇదిలా ఉంటే మున్నూరుకాపుల నుంచి నిజామాబాద్ జిల్లా నుంచి ప్రధానంగా ఆకుల లలిత, ధర్మపురి సంజయ్ ప్రయత్నంలో ఉన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరు ముందు వరసలో ఉంది. ఈయనతో పాటు బాల్కొండలో పోటీ చేసి ఓడిపోయిన ముత్యాల సునీల్‌రెడ్డి సైతం ఎంపి టికెట్ కావాలనే పట్టు పట్టారు. ఇలా రెడ్డి, మున్నూరుకాపు, పద్మశాలీ నేతల మధ్య టికెట్ పోరు నువ్వా నేనా అన్నట్లుగా సాగుతుంది. ఎవరు ఏటువైపు నుంచి పావులు కదుపుతున్నారో అంత చిక్కని పరిస్థితిలా మారింది. అయితే ఇప్పట్లో నిజామాబాద్ టికెట్ ఎవరికి అనేది అధిష్టానం తెల్చేలా కనిపించడం లేదు.

### నామినేటేడ్ పంచాయతీ...

జిల్లాలో నామినేటేడ్ పదవుల పంచాయతీ ముదురుతోంది. ఇప్పటికే అయిదుగురికి పదవులు వరించాయి. వీరిలో ముందుగా తాహెర్‌బిన్ హందాన్‌కు రాష్ట్ర ఉర్దు అకాడమీ ఛైర్మన్, డిసిసి అధ్యక్షుడిగా ఉన్న మానాల మోహన్‌రెడ్డికి కో ఆపరేటివ్ యూనియన్ ఛైర్మన్, మైన్స్ అండ్ మినరల్ బోర్డు ఛైర్మన్‌గా ఈరవత్రి అనిల్, అన్వేష్‌రెడ్డికి సీడ్స్ అండ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ పదవులను కట్టబెట్టారు. ఇలా బాల్కోండ నియోజక వర్గానికి చెందిన అన్వేష్‌రెడ్డి, మానాల మోహన్‌రెడ్డి, ఈరవత్రి అనిల్‌కు రాష్ట్ర స్థాయి ఛైర్మన్ పదవులు ఇవ్వడంపై అటు ముత్యాల్ సునీల్‌కుమార్, ఇటు జిల్లాకు చెందిన పలువురు నేతలు అసంతృప్తిలో ఉన్నారు. ఇతర నియోజక వర్గాలకు కనీసం ప్రాతినిధ్యం ఇవ్వడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

### వీరి మౌనం వెనక...

నామినేటేడ్ పదవుల పందేరంలో కాంగ్రెస్ నేతలు అలకపానుపు ఎక్కారు. ఎవరికి వారే పదవుల కోసం ప్రయత్నాలు చేస్తుండం, వెంటనే ఎన్నికల కోడ్ రావడంతో మౌనంగా ఉన్నారు. అయితే ముఖ్యంగా నిజామాబాద్ అర్బన్‌లో మహేష్‌కుమార్ గౌడ్‌కు ఎమ్మెల్సీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడుగు గంగాధర్ మిగిలారు. నిజామాబాద్ రూరల్ నుంచి నగేష్‌రెడ్డి, అరికెల నర్సారెడ్డి, బోధన్ నుంచి బోధన్ నుంచి కెప్టెన్ కరుణకర్ రెడ్డి, ఆర్మూర్ నుంచి ఎబి చిన్నా అలియాస్ శ్రీనివాస్‌లు కీలకంగా ఉన్నారు. అయితే వీరిని సైతం ఆయా స్థాయిలో ఏదోక నామినేటేడ్ పోస్టులను ఇస్తారనే ప్రచారం ఉన్నప్పటికి సదరు నేతలు అసంతృప్తిగా ఉన్నారు.
ఈ తరుణంలో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు ఏంత పని చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

# ఆ ఓట్ల లెక్కలపై ఆరా

(మొదటి పేజీ తరువాయి..)

సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్ మున్నూకాపు సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం ఇచ్చింది. దీంతో బిఆర్ఎస్ పార్టీ సైతం మూన్నూరు కాపు బిసి మంత్రం వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను రంగంలోకి దించింది. దీంతో ఇద్దరి మద్య పోరు బలంగానే ఉంటుందనే ప్రచారం ఊపందుకుంది. దీనికి తోడు బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్మూర్, బాన్సువాడ నుంచి ఒకోకసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014, 2019లో నిజామాబాద్ రూరల్ నుంచి గెలుపొందారు. దీంతో బాజిరెడ్డికి అవకాశం ఇచ్చినట్లు కనిపిస్తుంది. శాసన సభ ఎన్నికల్లో ఆయా పార్టీలకు వచ్చిన లెక్క ప్రకారం బిఆర్ఎస్ మొదటి వరుసలో ఉండగా కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంది. బిజెపి మూడో స్థానానికి పరిమితం అయింది. కానీ గత పార్లమెంట్ ఎన్నికల లెక్కల ప్రకారం బిజెపి మొదటి స్థానంలో 4,80,584 ఓట్లు, రెండో స్థానంలో బిఆర్ఎస్ కు 4,09,709 ఓట్లు, మూడో స్థానంలో కాంగ్రెస్ 69,240 ఓట్లకే పరిమితం అయింది. 2019 పార్లమెంట్ ఎన్నికల ఓట్లకు, 2023 శాసన సభ ఎన్నికలలో ఆయా పార్టీలకు వచ్చిన ఓట్ల తేడా పూర్తి భిన్నంగా ఉంది. ఈ తరుణంలో ఎవరికి వారే ధీమా వ్యక్తం చేయడం విశేషం.

### ఆర్మూర్ నియోజక వర్గం...

ఆర్మూర్‌లో బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి గెలుపొందారు. కాగా బిజెపికి 72,658(44.9) ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి పి.వినయ్‌కుమార్ రెడ్డి 42,989(26.56) ఓట్లతో రెండో స్థానానికి పరిమితం అయ్యారు. ఇక బిఆర్ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్ రెడ్డి 39,395(24.34) ఓట్లతో చివరగా నిలిచారు. నోటకు 1499 రావడం విశేషం. బిజెపికి 29,669 మెజారిటీ వచ్చింది.

### బోధన్ నియోజకవర్గం...

బోధన్ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి 66,963(38.95) ఓట్లతో గెలిచారు. బిఆర్ఎస్ షకీల్ అమెర్ 63,901(37.17) రెండో స్థానంలో నిలిచారు. ఇక బిజెపి అభ్యర్థి మోహన్‌రెడ్డి 33,555(19.52) మూడో స్థానానికి పరిమితం అయ్యారు. కాగా నోటకు 872 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్‌కు 3062 మెజారిటీ మాత్రమే వచ్చింది. అది జిల్లాలో అతి తక్కువ మెజారిటీ కావడం విశేషం.

### నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గం...

నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలో బిజెపి గెలుపొందింది. బిజెపి ధన్‌పాల్ సూర్యనారాయణకు 75,240(40.82) ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ షబ్బీర్‌అలీకి 59,853(32.47) ఓట్లు రాగా మూడో స్థానంలో నిలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేష్ గుప్తకు 44,829(24.32) ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా నోటకు 538 ఓట్లు వచ్చాయి. బిజెపికి 15,387 ఓట్ల మెజారిటీ వచ్చింది.

### నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం...


నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భూపతిరెడ్డి గెలుపొందారు. కాంగ్రెస్‌కు 78,378(40.19) రాగా బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ 56,415(28.93) ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. బిజెపి దినేష్ కూలాచారి మూడో స్థానంలో 49,723(25.5) ఓట్లతో పరిమితం అయ్యారు. నోటకు 2268 ఓట్లు రావడం విశేషం. అన్ని నియోజక వర్గాల కంటే ఇక్కడే అత్యధికంగా నోటాకు ఓట్లు రావడం విశేషం. ఇక్కడ కాంగ్రెస్‌కు 21,963 ఓట్ల మెజారిటీ వచ్చింది.

### బాల్కోండ నియోజక వర్గంలో...

బాల్కోండ నియోజక వర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి గెలుపొందారు. బిఆర్ఎస్‌కు 70,417(40.28) ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్‌కుమార్ 65,884(37.69) ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. బిజెపి అన్నపూర్ణమ్మ 30,250(17.3) ఓట్లతో మూడో స్థానానికి పరిమితం అయ్యారు. నోటకు 1162 ఓట్లు వచ్చాయి. బిఆర్ఎస్‌కు 4533 ఓట్ల మెజారిటీ వచ్చింది.

### కోరుట్ల నియోజకవర్గంలో...

జగిత్యాల జిల్లాలోని నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని కోరుట్ల నియోజక వర్గంలో బిఆర్ఎస్ గెలిచింది. బిఆర్ఎస్‌కు 72,115(39.28) ఓట్లు రాగా రెండో స్థానంలో బిజెపి 61,810(33.67) ఓట్లతో పరిమితం అయింది. కాంగ్రెస్ పార్టీ మూడో స్థానంలో 39,647(21.6) ఓట్లకు పరిమితం కాగా నోటాకు 1391 ఓట్లు వచ్చాయి. బిఆర్ఎస్‌కు 10,305 మెజారిటీ వచ్చింది.




### జగిత్యాల నియోజక వర్గంలో...

జగిత్యాల నియోజక వర్గంలో బిఆర్ఎస్ గెలిచింది. బిఆర్ఎస్ 70,243(39.83) ఓట్లతో ముందు వరసలో ఉంది. రెండో స్థానంలో కాంగ్రెస్ 54,421(30.86) ఓట్లతో నిలిచింది. కాగా బిజెపి మూడో స్థానంలో 42,138(23.89) ఓట్లు మాత్రమే వచ్చాయి. నోటాకు 1471 ఓట్లు రావడం విశేషం. ఇక్కడ బిఆర్ఎస్ 15,822 మెజారిటీ వచ్చింది.

### బిఆర్ఎస్‌కే అత్యధిక ఓట్లు...

2023లో జరిగిన నియోజక వర్గ ఎన్నికల్లో లెక్కల ప్రకారం బిజెపికి 3,65,374 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 4,08,135 ఓట్లు, బిఆర్ఎస్‌కు 4,17,315 ఓట్లు వచ్చాయి. నోటాకు 9191 ఓట్లు రావడం విశేషం. సుమారు పది వేల మంది ఓటర్లు నోటాకు ఓటు వేయడం గమనర్హం.

| అసెంబ్లీ | - బిజెపి | - కాంగ్రెస్ | - బిఆర్ఎస్ | - నోటా |
|---|---|---|---|---|
| ఆర్మూర్ - | 72,658(44.9) | 42,989(26.56) | 39,395(24.34) | 1499 |
| బోధన్ - | 33,555(19.52) | 66,963(38.95) | 63,901(37.17) | 872 |
| ని.అర్బన్ - | 75,240(40.82) | 59,853(32.47) | 44,829(24.32) | 538 |
| ని. రూరల్ - | 49,723(25.5) | 78,378(40.19) | 56,415(28.93) | 2268 |
| బాల్కోండ - | 30,250(17.3) | 65,884(37.69) | 70,417(40.28) | 1162 |
| కోరుట్ల - | 61,810(33.67) | 39,647(21.6) | 72,115(39.28) | 1391 |
| జగిత్యాల - | 42,138(23.89) | 54,421(30.86) | 70,243(39.83) | 1471 |
| **మొత్తం -** | **3,65,374** | **- 4,08,135** | **- 4,17,315** | **- 9191** |

**ఈ తరుణంలో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు ఏంత పని చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.**

# ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ...



**రుద్రూర్, మార్చ్ 24 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ మందిర్ సమీపంలో గల కటికె జలోజి ఇంట్లో చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి తాళం పగుల గొట్టి సుమారు రూ.50 వేల ఇత్తడి సామానును దుండగులు దోచుకెళ్లారని ఇంటి యజమాని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ఘనంగా హెూలీ సంబరాలు....



**రుద్రూర్, మార్చ్ 24 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి, అంబం (ఆర్) రాయకుర్, సిద్ధాపూర్ గ్రామాల్లో ఆదివారం హెూలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య ప్రజలు హెూలీ పండుగను జరుపుకున్నారు. గ్రామ ఏ వీధిలో చూసినా హెూలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యవతీ యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. ఇలా రంగులు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని నమ్ముతారు. దీన్ని ప్రేమ, అభిరుచి, భావోద్వేగాలు, బంధుత్వాలకు ప్రతీకగా భావిస్తారు. నిన్న రాత్రి పలుచోట్ల హెూలీ సందర్భంగా కామ దహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడి పాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బొప్పాపూర్ గ్రామంలో ఆదివారం కామా దహనంతో పాటు కుస్తీ పోటీలు నిర్వహించారు. పూర్వీకుల ఆయన ఆనవాయితీ ప్రకారం సారగామ ఉన్న గ్రామాల్లో ఆదివారం హెూలీ పండగను జరుపుకోగా మిగతా గ్రామాల్లో సోమవారం హెూలీ పండగను జరుపుకోనున్నట్లు గ్రామస్తులు తెలియజేశారు.

# బైక్ అదుపు తప్పి యువకుడి మృతి

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 24**
బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందడం జరిగింది. మాక్లూర్ ఎస్ఐ కథనం ప్రకారం ఆలూరు మండలం కల్లేడ గ్రామ శివారులో కొల్లిపాక సాయిలుఏసాయి(24) మాణిక్ భండారు(మహాలక్ష్మి నగర్ కాలనీ)చెందిన యువకుడు మేస్త్రీ పని నిమిత్తం 17-03-24 ఆదివారం నాడు ఆలూరు గ్రామానికీ మేస్త్రీ పనికి వెళ్ళినాడు హెూలీ పండుగ జరుపుకోవడానికి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా కల్లేడ శివారు లోకీ వెళ్ళగానే బైక్ అతివేగంతో అజాగ్రత్తగా నడపడంతో బైక్ కంట్రోల్ కాకపోవడంతో అదుపు తప్పి తనంతట తానే రోడ్డు పక్కన ఉన్న బండ రాయికి గుద్దుకోవడంతో తలకు బలంగా తగలడంతో మృతుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని అన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.

# సెపక్ తక్రా తెలంగాణ సబ్ జూనియర్ బాలికల జట్టు కెప్టెన్ గా జిల్లా క్రీడాకారిణి లాస్య ప్రియా





**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 24:** 25 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు కర్ణాటక రాష్టం లోని ధవనగిరి లో జరిగే 26 వ సెపక్ తక్రా సబ్ జూనియర్ టోర్నమెంట్ కు జిల్లాకు చేందిన లాస్య ప్రియా కెప్టెన్ వ్యవరిస్తున్నారని జిల్లా సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాధరి సంజీవరెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఆదివారం రాష్ట్ర జట్టు కు ప్రతినిత్యం వహిస్తున్న క్రీడాకారులకు కిట్టు పంపిణి చేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో సెపక్ తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ ఎస్ అర్ ప్రేమ్ రాజ్,హైదరాబాద్ సెపక్ తక్రా అధ్యక్షులు సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గదారిసంజీవరెడ్డి పాల్గొన్నారు. నిజామాబాదు జిల్లా కు చేందిన ఆరుగురు క్రీడాకారులు రాష్ట్ర జాట్లకు ప్రతినిత్యం వహిస్తున్నారు. జిల్లా క్రీడాకారిణి రాష్ట్ర సబ్ జూనియర్ జట్టు కు కెప్టెన్ గా ఎంపిక పట్ల జిల్లా అధ్యక్షులు కేశ వేణు, ఉపాధ్యక్షులు దీపిక, ల్యాబ్ గంగారెడ్డి, సంయుక్త కార్యదర్శి మీసాల ప్రశాంత్ కుమార్ పలు క్రీడా సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.

## పతంజలి యజ్ఞ సహిత యోగ కేంద్రం ఆధ్వర్యంలో మట్టిస్నానం....



**రుద్రూర్, మార్చ్ 24 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల కేంద్రంలోని పతంజలి యజ్ఞ సహిత యోగ కేంద్రం ఆధ్వర్యంలో బోధన్ మండలం, వివిధ యోగ కేంద్రాల నుండి 74 మంది యోగసాధకులు మడ్ బాత్ లో పాల్గొనడం జరిగింది. ఈ మడ్ బాత్ ను 24-3-2024 ఆదివారం రోజు ఉదయం 7 గంటల నుంచి 10.30 నిమిషాల వరకు రుద్రూర్ చెరువు కట్ట దగ్గర ఉన్న పల్లె ప్రకృతి వనం నందు ( మడ్ బాత్ ) మట్టి స్నానం ను నిర్వహించడం జరిగింది. ఈ మట్టి స్నాన ముఖ్య ఉద్దేశము పంచ మహా భూతాలలో ఒకటైన భూమి లేదా పృథ్వి చాలా అమూల్యమైనది, ఈ భూమిపై ఉన్న పుట్టమన్ను ,చెరువు మన్నును వివిధ రకాల ఆయుర్వేద ఔషధ వేప , తిప్పతీగ, కలబంద, గో మూత్రం ,ఆవుపేడ, తేనె వివిధ రసాలను మడబాతులో కలిపి శరీరానికి పూసి ఒక గంట సేపు సూర్యుని ముందు నిలబడి యోగ మరియు ప్రాణాయామం చేయడం వల్ల వివిధ రకాల చర్మరోగాలు నివారణ, బిపి షుగర్ , కొలెస్ట్రాల్ , హృదయ సంబంధిత రోగాలను దూరం చేయడం పాటు వివిధ రోగాలకు కారణమైన వైరస్ల నివారణ కొరకు 24 రకాల ఔషధమూలికలతో మట్టి స్నానం చేయించడం జరిగింది దీని ద్వారా రోగ నిరోధక శక్తిని పెరుగుతుందని రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్ మహాజన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ గ్రామ మాజీ ప్రథమ పౌరులు ఇందూర్ చంద్రశేఖర్ , కె.వి మోహన్ ,పురుషోత్తం , మంచాల శ్రీనివాస్, లక్ష్మీ నరసయ్య,ఆర్కే శీను హనుమాన్లు , నవీన్ గౌడ్ ,పుట్టి ప్రకాష్, సాయిలు , పుట్టి శ్రీను , బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయానికి విచ్చేసినటువంటి యూనివర్సిటీ ఇంచార్జ్ విసి , హాయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గారికి సన్మానం చేసిన - ఎన్ ఎస్ యు ఐ



**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 24:**
తెలంగాణ విశ్వవిద్యాలయంలో వచ్చినటువంటి ఇన్చార్జి వీసీ బుర్ర వెంకటేశం ఐఏఎస్ గారికి తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ యూ ఐ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం , ప్రధాన కార్యదర్శులు రాజేందర్, బానోత్ సాగర్ నాయక్ మాట్లాడుతూ యూనివర్సిటీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా యూనివర్సిటీ లో బాలికల వసతి గృహం మరొకటి ఏర్పాటు చేయాలని, ఆడిటోరియం మరియు ఇంటిగ్రేటెడ్ ఐదు సంవత్సరాల కోర్సులకి ప్లేస్మెంట్స్ కల్పించలి మరియు లైబ్రరీలో కాంపిటీటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచాలి,
గత 2 సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ విడుదల చేయాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న భోధన,బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజేశన్ చేయాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ యాదగిరి, బాసర త్రిబుల్ ఐటీ యూనివర్సిటీ వీసీ, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు విజయ్, నిరంజన్, శ్రీకాంత్, బాలాజీ తదితరులు పాల్గొనడం జరిగింది.

# భారతీయ వాస్తవ చరిత్ర పుస్తకాలను కొనండి ఇవ్వండి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 24:** ఇందూరు ప్రజలందరూ వాస్తవ భారతీయ చరిత్రను తెలుసుకోవాలని అందుకోసం జాతీయ వాద దృష్టితో రాసిన వాస్తవ చరిత్ర పుస్తకాలను అందరూ తప్పకుండా చదవాలని ఇతిహాస సంకలన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్ కోరారు. ఇతిహాస సంకలన సమితి జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఇక నుంచి ఇందూరు జిల్లా వాసులందరికీ చరిత్ర గ్రంథాలయం అందుబాటులో ఉంటుందని అదేవిధంగా ఎన్నో అద్భుతమైన చరిత్ర పుస్తకాలు అమ్మకానికి కూడా అందుబాటులో ఉన్నాయని వాటన్నిటిని తప్పకుండా ప్రతి ఒక్కరూ చదవాలని స్త్రీ పురుషులందరూ వయోభేదం లేకుండా అందరూ చరిత్ర పుస్తకాలను చదవాలని కోరారు. సంస్థ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ దాస్ మాట్లాడుతూ మన గత చరిత్రను తెలుసుకోకపోతే మన భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని మన పూర్వీకులు చేసిన పొరపాట్లు తప్పులు పునరావృతం కాకుండా సరైన మార్గంలో మనం నడవాలంటే దానికి ఆధారం కేవలం మన యొక్క చరిత్ర మాత్రమేనని అందుకే ప్రతి ఒక్కరు చరిత్ర పుస్తకాలను కొని చదవాలని కోరారు అంతేకాకుండా చాలామంది ఇళ్లల్లో చరిత్ర పుస్తకాలు ఇతర స్థల పురాణాలు, క్షేత్రాలకు సంబంధించిన ఎన్నో పుస్తకాలు ఉంటాయని వాటిని ఇతిహాస సంకలన సమితి ద్వారా నిర్వహించబడుతున్న అష్మక చరిత్ర గ్రంథాలయానికి ఇస్తే ఎంతో మందికి ఆ పుస్తకాలు ఉపయోగపడతాయని కావున తమ తమ ఇళ్లల్లో పుస్తకాలు కలిగి ఉన్న వారందరూ వాటిని చరిత్ర గ్రంథాలయానికి అందించాలని కోరారు. చరిత్ర కోసమే పునరంకితమై పనిచేస్తున్న అఖిల భారతీయ సంస్థ ఇతిహాస సంకలన సమితిలో సభ్యులుగా చేరదలచిన వారు మరియు చరిత్ర పుస్తకాలు కావలసినవారు మరియు పుస్తకాలు గ్రంథాలయానికి ఇవ్వదలచిన వారు ఈ నెంబర్లను 9440450245, 9951939737 సంప్రదించాలని కోరారు .ఈ సమావేశంలో జిల్లా కమిటీ సంరక్షకులు యాదవరావు మరియు సభ్యులు రాధా, భూపతి , ఋషి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే వివాహిత హత్య

నిజామాబాద్ మార్చ్ / 23 ( **ప్రజాజ్యోతి** ): మున్సిపల్ పరిధి లోని సంతోష్ నగర్ లో గుర్తు తెలియని దుండగులు శనివారం వివాహిత మహిళల గొంతు కోసి హత్య చేశారు. స్థానికుల వివరాల ప్రకారం వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన లాస్యకు ఆర్మూర్ పట్టణానికి చెందిన రాకేష్ తో 4 సంవత్సరాల క్రితం వివాహమైంది. మృతురాలి భర్త రాకేష్ బ్రతుకుతెరువు కోసం గల్ఫ్ దేశానికీ వెళ్లారని తెలిపారు. అత్త చిన్నుబాయితో స్థానికంగా కలిసి నివాసం ఉంటుంది వీరికి ఆరు నెలల పాప ఉంది. శనివారం మధ్యాహ్నం గుర్తుతెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి ఆమె గొంతు కోసి హత్య చెసి పరారయ్యాడు. స్థానికుల ధ్వారవిషయం తెలుసుకున్న పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సి ఐ రవి కుమార్ తెలిపారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 24:** తెలంగాణలో విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 276 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ, హైయర్ ఎడ్యుకేషన్ మరియు వైస్ ఛాన్సర్ అయినా బుర్ర వెంకటేశం ఐఏఎస్ గారికి ఈరోజు వినతి పత్రం అందజేయడం జరిగింది తాము 17 సంవత్సరాల నుండి యూనివర్సిటీ అభివృద్ధి కోసం ఎంతగానో పాటు పడుతూ అతి తక్కువ జీతంతో యూనివర్సిటీకి అభివృద్ధికి సేవలు అందిస్తున్నామని మాకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వైస్ ఛాన్సర్ గారికి ఉద్యోగులు వివరించడం జరిగింది ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ గారు సానుకూలంగా స్పందించి ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తానని అలాగే కొన్ని పోస్టులు మాత్రమే సాంక్షన్ ఉన్నాయని మిగతా పోస్టులు కూడా శాంక్షన్ అయ్యే విధంగా చొరవ తీసుకుని అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ యూనియన్ సభ్యులు సురేష్, J నరేష్, డాక్టర్ రవీంద్ర నాయక్, శ్రీధర్, గులాబ్, తోట సురేష్, రమేష్, గంగాధర్ ఇతరులు సభ్యులు ఉన్నారు.

## కామదహనం... ఘనంగా హెలి వేడుకలు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 24 :** రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం రాత్రి కామా దహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం హెూలీ పర్వదినం సందర్భంగా ఆయా గ్రామాలలో అంబరాన్ని అంటే విధంగా హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు.తెలుగు నెలల్లో చివరిది ఫాల్గుణ మాసం. హెూలీ పర్వదినం ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు. చతుర్దశి నాడు కాముని దహనం జరిపి మరుసటిరోజు పాల్గుణ పౌర్ణమి రోజు హెూలీ పండుగను జరుపుకుంటారు.హిరణ్య కశ్యపుని సోదరి హెూలిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమవుతుంది. ఆ రాక్షసి చనిపోయిన రోజును పురస్కరించుకుని హెూలీ పండుగను నిర్వహిస్తారని కొందరంటారు. ఇంకొందరు ఫాల్గుణ పౌర్ణమి నాడు కాముని పున్నమి పేరిట సంబరాలు జరుపుకుంటారు. సతీవియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు. మన్మథుడు శివుడిపైకి పూల బాణాన్ని ప్రయోగించి, తపోభంగం కలిగించాడు. తపో భంగంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు కావడం వల్ల ఆ రోజు కామదహనం పేరుతో మన్మథుడి బొమ్మను గడ్డితో చేసి తగులబెడతారు. అనంతరం మండల కేంద్రంలో కుస్తీ పోటీలను మల్ల యోధులకు నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న మండల యోధులకు గెలుపొందిన వారికి నగదు బహుమతులను తాజా మాజీ సర్పంచ్ రమేష్ కుమార్ అందజేశారు. ఈ వేడుకలలో గ్రామ పెద్దలు, యువతి,యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన డిస్ట్రిక్ట్ హజ్ సొసైటీ సమావేశం

### పాల్గొన్న ఎస్సీ ఎస్టీ బిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 24:** ఈ ఏడాది హజ్‌కు ఉద్దేశించిన హజ్ యాత్రికుల మొదటి హజ్ శిక్షణ శిబిరం ఈ రోజు 24న జరిగింది బోధన్ రోడ్ NN ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 4 గంటల వరకు ఈ శిక్షణా శిబిరం జరిగింది హజ్ యాత్రికులందరూ ఈ శిక్షణా శిబిరానికి హాజరు అయ్యారు. ఈ శిక్షణా శిబిరాన్ని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమం సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ప్రారంభించారు . వీరితోపాటు హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషాఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ కూడా పాల్గొన్నారు మత పండితులు ముఖ్యమైన లాజిస్టిక్ ఏర్పాట్లు, హజ్ యాత్ర సన్నాహాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో




మహిళా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హజ్ యాత్రికులు హజ్ శిక్షణా శిబిరాల్లో పాల్గొని వారి సందేహాలు నివృత్తి చేసుకున్నారు హజ్ యాత్రికులు హజ్ శిక్షణా శిబిరంలో పాల్గొన్న వారికి షబ్బీర్ అలీ గారు హజ్ యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మక్కాలో కూడా ఇక్కడి నుండి వెళ్ళిన వారికి ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్

**ఏర్గట్ల ప్రజాజ్యోతి మార్చ్ 24** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ దేవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకుమార్, లింగారెడ్డి, ముస్కమోహన్, గడ్డం జీవన్ అనిల్,భాను తదితరులు పాల్గొన్నారు.



# దుపల్లి లో కుస్తి పోటీలు

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 24:** సాంప్రదాయ ఆచారాల మేరకు ప్రతి సంవత్సరం హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని కుస్తీ పోటీలను నిర్వహించడం జరుగుతుందని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లింగన్న యాదవ్ తెలిపారు. ఆదివారం మండలంలోని దూపల్లి గ్రామంలో హెూలీ సందర్భంగా మల్లయోధులకు కుస్తీ పోటీలను నిర్వహించారు. కుస్తీ పోటీలో 50 రూపాయల నుండి మొదలుకొని



2000 చివరికి కుస్తీ వరకు పోటీలను నిర్వహించినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సాయ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు, యువకులు మల్ల యోధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన వైస్ ఛాన్సర్ బి వెంకటేశం ఐఏఎస్

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 24:** తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు అనంతరం రాష్ట్రంలోనే సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ బుర్ర వెంకటేశం కు కీలకమైన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, కాలేజీ విద్య కమిషనర్ గా, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ గా, తెలంగాణ విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ఉపకులపతి తో పాటుగా ఇటీవల గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా కూడా సర్కారు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రంలో అప్పగించిన అన్ని శాఖలలో కీలకమైన బాధ్యతలు నిర్విరామమముగా ఒకవైపు నిర్వహిస్తూనే తెలంగాణ విశ్వవిద్యాలయ అభివృద్ధికి తీవ్రమైన కృషి చేస్తూ రూసా కు 10 కోట్ల నిధుల సంక్షంతోపాటుగా పలు అభివృద్ధిపనులకు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని ఆదివారం సందర్శించిన వైస్ ఛాన్సర్ బుర్ర వెంకటేశం ఐఏఎస్ తెలంగాణ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరి పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు.అనంతర వైస్ ఛాన్సర్ నివాసంలో వైస్ ఛాన్సర్ గారిని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఐఏఎస్ , జాయింట్ కలెక్టర్ , మున్సిపల్ కమిషినర్ ,అడిషనల్ కలెక్టర్ ,ఆర్.డి.ఓ. మరియు తదిర ఉన్నతాధికారులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ క్రమంలో విశ్వవిద్యాలయ భూమి 70 ఎకరాలు కేసులో ఉన్నదని, 60 ఎకరాలు సారంగాపూర్ భూమికి హద్దులు లేవని రిజిస్ట్రార్ గుర్తుచేయగా ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని వైస్ ఛాన్సర్ కలెక్టర్కు చుచించగా కలెక్టర్ పరిష్కరానికి హామీఇచ్చినారు.

### *అన్ని బిల్డింగ్ లను సందర్శించిన వైస్ ఛాన్సర్*

విశ్వవిద్యాలయ పరిసరాల మీద ఉన్న ఆసక్తితో వైస్ ఛాన్సర్ బుర్ర వెంకటేశం బాలికల హాస్టల్ బిల్డింగ్స్ ను సందర్శించి రూసా ద్వారా



విడుదలైన 7 కోట్ల తో నూతన బాలికల బిల్డింగ్ కు ఎన్నికల కోడ్ అనంతరం నిర్మాణ పనులు మొదలు పెట్టాలని సూచించారు. బాలికల కొరకు ఒక ఫిసికల్ డైరెక్టర్ పోస్ట్ ఏర్పాటు కు ప్రతిపాదనలు పంపించాలని రిజిస్ట్రార్ కు సూచించారు. అనంతరం బాలుర వసతి గృహం సందర్శించి విద్యారులతో ముఖాముఖీ సంభాషణ జరిపినాడు .విద్యార్థులు తమ సమస్యల మీద అందించిన నివేదికను తీసుకొని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. 2 సంవత్సరాలనుండి ట్యూషన్ ఫీ ,మెస్ చార్జీలు బకాయిలు ఉన్నయని విద్యార్థులు తెలియజేయగా వెంటనే విడుదల చేయాలనీ కలెక్టర్ ను ఆదేశించాడు. ఆ తరువాత సెంట్రల్ లైబ్రరీ ని తనిఖీలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులతో కాంపిటేషన్ ఎగ్జామ్స్ లో మరియు గ్రూప్ వన్ గ్రూప్ 2 టేటు లాంటి ఎగ్జామ్స్ కి పోటీపడి చదవాలని మీకు ఎలాంటి కావాల్సిన పుస్తకాలు అయినా అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తున్నామని విద్యార్థినీ విద్యార్థులతో తెలియజేయడం జరిగింది. నూతనంగా నిర్మిస్తున్న సైన్స్ కళాశాల బిల్డింగును కలియతిరిగినాడు. నూతనంగా నిర్మిస్తున్న సైన్స్ కళాశాల బిల్డింగ్ లో ఎలాంటి నాణ్యత లోపాలు ఉండరాదని అధికారులను ఆదేశించారు. 2 వ అంతస్తులో సెమినార్ హాల్ కు అంచనా ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. అనంతరం నూతనంగా ఆడిటోరియం నిర్మాణానికి సంబంధించి విలువ అంచనా వేసి నివేదిక పంపించాలని రిజిస్టార్ సూచించారు.2014 లో నియామకం కాబడిన బోధన సిబ్బంది పదోన్నతులపట్ల గవర్నమెంట్ ప్లీడర్ అభిప్రాయం కొరకు రిజిస్ట్రార్ ను లేఖ రాసి త్వరలో సానుకూలంగా పదోన్నతులు పూర్తిచేయాలని సూచించారు. అవుట్ సోర్సింగ్ సిబ్బంది అందించిన నివేదికను తీసుకొని సమ్మె పట్ల అసంతృప్తి వ్యక్తం చేసి 275 పోస్టులకు గాను 47 మాత్రమే మంజూరి అయినాయని మిగిలినవి ప్రభుత్వ నిర్ణయాల ప్రకారం పోస్టుల సాంక్షన్కు ప్రయత్నిస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగం మీద ఉన్న ప్రేమతో విశ్వవిద్యాలయాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలని తపనతో నిరంతరం రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి ద్వారా ఎప్పటికప్పుడు విశ్వవిద్యాలయంలోని జరిగే కార్యక్రమాల నివేదిక తెప్పించుకొని సరైన మార్గ నిర్దేశం చేస్తూన్నారని సంతృప్తి వ్యక్తం చేసినారు . ఈ కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్ గారు. చీఫ్ వాడెన్ మహేందర్ ఐలేని గారు. డాక్టర్ కిరణ్మయి . డాక్టర్ నాగరాజ్ తెలంగాణ వర్సిటీ వినోద్ గారు అసిస్టెంట్ ఇంజనీర్ , అసిస్టెంట్ రిజిస్ట్రార్ బుర్ర సాయిగౌడ్ .సూపెరిండేంట్ భాస్కర్ మరియు విద్యార్థులు ,సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.